ఆకాశవాణి, హైదరాబాద్ విభాగం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25.06.2025 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో అత్యవసర పరిస్థితి విధించి 50 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా అప్పటి దురాగతాలను గుర్తు చేసుకుంటూ ఈరోజు సంవిధాన్ హత్య దివస్ ను పాటిస్తున్నారు.
2. రాష్ట్రంలో గ్రామ పంచాయితీ ఎన్నికలను మూడు నెలల్లోగా నిర్వహించాలని హైకోర్టు తీర్పు చెప్పింది.
3. 41 ఏళ్ల తర్వాత భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో సహా నలుగురు కొద్దిసేపటి క్రితం రోదసి యాత్రకు బయల్దేరారు.
4. ఆపరేషన్ సిందూ కార్యక్రమం కింద ఇజ్రాయిల్ నుంచి ఇప్పటివరకు సుమారు 818 మంది భారతీయులు స్వదేశానికి సురక్షితంగా చేరుకున్నారు.

PM - SAMVIDHAN HATYA DIWAS

ఈరోజు సంవిధాన్ హత్య దివస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో దృఢంగా నిలబడినవారికి వందనం చేశారు. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఉన్న చీకటి అధ్యాయాలలో ఒకదానికి ఈరోజు దేశం యాభై సంవత్సరాలు పూర్తి అవుతుందని నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. ఈ రోజున భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన విలువలను పక్కన పెట్టారని, ప్రాథమిక హక్కులు నిలిపివేయబడ్డాయని, పత్రికా స్వేచ్ఛను తుడిచిపెట్టారని, అనేక మంది రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు పౌరులను జైలులో పెట్టారని నరేంద్ర మోది అన్నారు.

NSD

అత్యవసర పరిస్థితి-సంవిధాన్ దివస్

అత్యవసర పరిస్థితి జాతీయ ఆవశ్యకత కాదని, అది ఒక వ్యక్తి ప్రజాస్వామ్య వ్యతిరేక మనస్తత్వానికి ప్రతీక అని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పేర్కొంటూ, సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారు. అత్యవవసర పరిస్థితి కాలంలో పత్రికా స్వేచ్ఛ హరించుకుపోయిందని, న్యాయవ్యవస్థ చేతులకు సంకెళ్లు పడ్డాయయని,సామాజిక కార్యకర్తుల జైళ్ల పాలయ్యారని ఆయన తెలిపారు. కాగా, అప్పటి ఆర్ఎస్ఎస్ యువ ప్రచారక్, నేటి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అనుభవాలపై వెలువడిన పుస్తకాన్ని అమిత్ షా ఈ రోజు ఆవిష్కరిస్తారు. అత్యవసర సరిస్థితి కాలంలో తన ప్రస్థానాన్ని ఈ పుస్తకం వివరిస్తుందని నరేంద్రమోదీ సామాజిక మాధ్యంలో పోస్టు చేశారు.

ఎన్ఎస్డీ

గ్రామ పంచాయితీ ఎన్నికలు

రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు మూడు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. పంచాయితీల పాలక వర్గాల గడువు గత ఏడాది జనవరితోనే ముగిసింది.

ఎన్నికల నిర్వహణకు 60 రోజుల వ్యవధి కావాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు విన్నవించింది. ఆ మేరకు న్యాయస్థానం ఈ తీర్పు వెలువరించింది.

ఎస్.డి.పి

శుభాంశు శుక్లా

41 ఏళ్ల తర్వాత భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్రకు బయల్దేరి వెళ్ళారు. యాక్సియం-4 మిషన్లో భాగంగా మొత్తం నలుగురు వ్యోమగాములు కలిసి అంతరిక్ష యాత్రను చేపట్టారు. ఈ మధ్యాహ్నం 12 గంటల 1 నిమిషానికి ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలో అడుగుపెడుతున్న రెండో భారతీయుడిగా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరనున్న తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డులకెక్కనున్నారు. కేంద్ర సాంకేతిక శాఖ సహాయమంత్రి జితేంద్రసింగ్ శుభాంశు శుక్లా బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోది నేతృత్వంలో అంతరిక్ష పరిశోధనా రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టిన తరువాత భారతదేశం అగ్రగామిగా నిలిచిందని ఆయన అన్నారు.

ఎన్.ఎస్.డి.

బోనాలు

ఆషాఢ బోనాలు రేపు హైదరాబాద్ గోల్కొండ కోటలో ప్రారంభమ వుతాయి. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించిన తరువాత వచ్చే నెల 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో, 21న లాల్ దర్వాజలో బోనాల ఉత్సవాలు జరుగుతాయి. 24న బోనాల ఉత్సవాలు ముగుస్తాయి.

డెస్క్

పాస్ పోర్టు

తెలంగాణ రాష్ట్ర పోలీసు విభాగం వెరీ ఫాస్ట్ యాప్ ద్వారా పాస్ పోర్టు దరఖాస్తుల ధృవీకరించి, పరిష్కరించడంలో దేశంలో రెండో స్థానంలో నిలిచారు. అందుకుగాను ఇంటిలిజెన్స్ విభాగం డి.జి శివధరర్ రెడ్డి నిన్న ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి పబిత్ర మార్గరీటా నుంచి పురస్కారం అందుకున్నారు.

డెస్క్

NCC:

తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ NCC విభాగం సమర్ధంగా పనిచేస్తోందని, ముఖ్యంగా మహిళా కేడెట్లు చురుగ్గా పని చేస్తున్నారని NCC Director General లెఫ్టినెంట్ జనరల్ గుర్ బీర్ పాల్ సింగ్ చెప్పారు. హైదరాబాద్ లోని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ NCC డైరెక్టొరేట్ ను ఆయన సందర్శించి కేడెట్స్ తో ముచ్చటించారు. అనంతరం ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ....

( Sound Byte- లెఫ్టినెంట్ జనరల్ గుర్ బీర్ పాల్ సింగ్)

MSM/ MSL

పివి విజ్ఞానకేంద్రం

వంగరలో చేపట్టిన పి.వి. విజ్ఞానకేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. ఆమె ఈరోజు విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటి, అందంగా తీర్చిదిద్దాలని సూచించారు.

పిటిసి వరంగల్

రైతు  భరోసా

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 11 వేల మంద రైతులు రైతు భరోసా పథకం కింద లబ్ధిపొందారు. ఈ సందర్భంగా నిన్న రైతు విజయోత్సవ కార్యక్రమంలో జిల్లాలోని దుర్శెడు గ్రామ రైతులతో నిర్వహించిన ప్రత్యక్ష ప్రసారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారు రైతులు కామ్ రెడ్డి రామ్ రెడ్డి, మల్లేశం యాదవ్, మూల వెంకటేష్ గౌడ్ ఆకాశవాణితో తమ ఆనందాన్ని పంచుకుంటూ ........

1) కామ్ రెడ్డి రామ్ రెడ్డి........... బైట్

( రైతు, బొమ్మకక్కల్ గ్రామం, కరీంనగర్ జిల్లా)

2) మల్లేశం యాదవ్............. బైట్

( రైతు, చేగుర్తి గ్రామం, కరీంనగర్ జిల్లా)

3) మూల వెంకటేష్ గౌడ్........ బైట్

( రైతు, చేగుర్తి, కరీంనగర్ జిల్లా)

పీటీసీ....కరీంనగర్

సంవిధాన్ దివస్-రాజన్న

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంవిధాన్ దివస్ ను పాటిస్తున్నారు.అత్యవసర పరిస్థితి దేశ చరిత్రలే చీకటి అధ్యయమని బీజేపీ జిల్లా శాఖ అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి పేర్కొన్నారు. భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తదతరులు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. దేశంలో అత్యవసర పరిస్థితుల కాలాన్ని గుర్తు చేసుకుంటూ నల్లగొండలో సంవిధాన్ దివస్ నిర్వహించారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు.

పిటిసి నల్గొండ, రాజన్న సిరిసిల్ల

ప్రదర్శన

కుల వృత్తుల వారికి పెద్దఎత్తున ఉపాధి, ఆదాయాలను పెంచే కుటీర పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. హైదరాబాద్ లో ఈ ఉదయం BC సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతి వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ సహా పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, చేతి వృత్తుల ఉత్పత్తులను ప్రోత్సహించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

MSL

రైతు భరోసా - రాజన్న

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు 145.24 కోట్ల రూపాయలు జమ అయ్యాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో లక్షా 24 వేల 292 మంది రైతులు లబ్ది పొందారని ఆయన పేర్కొన్నారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

ఓపరేషన్ సింధు

ఆపరేషన్ సింధు కార్యక్రమం కింద ఇజ్రాయిల్ నుంచి ఇప్పటివరకు 818 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. కేంద్ర కార్మిక ఉపాధి శాఖ సహాయ మంత్రి కె.శోభా – 224 మంది భారతీయులకు ఈరోజు స్వాగతం పలికారు. ఇజ్రాయిల్ నుంచి భారతీయులను రప్పించడంలో, వారికి భద్రత కల్పించడంలో ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.

ఎన్.ఎస్.డి.

వాతావరణ

రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో రాగల నాలుగు రోజులలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని -వాతావరణ కేంద్రం తెలిపింది. కాగా, ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా జూరాల ప్రాజెక్టుకు వదర నీరు చేరుతోంది. ఏడు గేట్లు ఎత్తి అదనపు నీటిని దిగువకు వదులుతున్నారు.

డెస్క్